సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
బుధవారం 8 మే 2024
పేజీలు : 10

# బిఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 07): మీర్పేట్ లోని బిఆర్ఎస్ ఆరో డివిజన్ కార్పొరేటర్ బి.మమతా ప్రవీణ్ బిజెపి పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పి.నరసింహ తో పాటు 31వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఆరో డివిజన్ కార్పొరేటర్ మమత ప్రవీణ్ భారతీయ జనతా పార్టీతీర్థం పుచ్చుకున్నారు. మీర్పేట్ అధ్యక్షుడుపెంద్యాల నరసింహ, బడంగ్పేట్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు అండదండగా భారతీయ జనతా పార్టీ ఉంటదని అన్నారు. మోడీ పాలనలో చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కాలనీ ప్రతి ఇంటికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు నీల రవి నాయక్, శ్రావణ్ కుమార్ కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ కార్నర్ మీటింగ్ కేటీఆర్ రోడ్ షో సక్సెస్

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ కరెంటు కోతలు నీళ్ల బాధలు
- తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న.... 2023లో చోటో మియా, 2014 లో బడే మియా
- తెలంగాణ రాణి రుద్రమదేవి సబితా ఇంద్రారెడ్డినే
- కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు





బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 07): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కరెంటు కష్టాలు నీటి కష్టాలు మొదలయ్యాయని మాజీ మంత్రి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు బడంగ్పేట్ కార్నర్ మీటింగ్లో విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోమవారం రాత్రి బడంగ్పేట్ లో రోడ్డు షో కార్నర్ మీటింగ్లో కేటీఆర్ మాట్లాడుతూ.... అబద్దాల హామీలతో గద్దెనెక్కిన వారికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2014సం. లో బడే మియా గా మోడీ 2023సం..లో చోటో మియా రేవంత్ ఇద్దరి కలిసి తెలంగాణ ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. మిగతా 2లో

# ప్రజలందరి గుండెల్లో మోడీ...

- కమలానికి ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలి : కొండా సంగీతారెడ్డి
- వికారాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కొండా సంగీతా రెడ్డి



వికారాబాద్,మేజర్న్యూస్(మే07)ః దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిలిచిపోయారని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీత రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ గంజ్ ప్రాంతంలో తన భర్త గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీని మూడవ సారి ప్రధాన మంత్రి చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ఇలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆమె తెలిపారు. మే 13వ తేదీన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలి వచ్చి పోలింగ్లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని సంగీతారెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఇంటింటి ప్రచారంలో వికారాబాద్ జిల్లాకు చెందిన భారతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు యాస్కి శిరీష, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

**చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మే07)ః: పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాటులకు తావునీయకుండా సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శశాంక సూచించారు. పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి ఈవీఎంల స్ట్రాంగ్ రూం, మేరినాట్ పాఠశాలలో నిర్వహిస్తున్న కమిషనింగ్, ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్ కు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరం మేరకు అదనంగా సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. మిగతా 2లో

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్

- కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించండి
- అబద్దాల రేవంత్ కి బుద్ధి చెప్పండి
- అక్షింతలు పంచితే బీజేపీకి ఓటేస్తామా?
- తెలంగాణ కోసం గళమెత్తే బీఆర్ఎస్‌కు ఓటేయండి
- బీసీలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి
- కుల్కచర్లలో ప్రజా ఆశీర్వాద సభ



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 07)ః96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరిని ఒక్కతాటికి తీసుకువచ్చి, వారి ఐక్యతకు పాటుపడ్డ చేవెళ్ల పార్లమెంట్? నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజలతో మమేకం అయిన ఒక మంచి వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ అని, జడ్పీ చైర్మన్ గా,ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి సేవ చేశారని, బడుగు బలహీన వర్గాల గొంతుకగా జ్ఞానేశ్వర్ వాణి పార్లమెంట్ లో వినిపించేలా కృషిచేద్దామన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల సన్నాహాక ప్రక్రియలో భాగంగా మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అధ్యక్షతన పివిఆర్ గార్డెన్ లో ఉమ్మడి కుల్కచర్ల మండల ప్రజా ఆశీర్వాద సభలో సవిత ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుత ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లాడన్నారు. మిగతా 2లో



# బడంగ్‌పేట్ కార్నర్ మీటింగ్ కేటీఆర్ రోడ్ షో సక్సెస్



***మొదటిపేజీ తరువాయి...*** తెలంగాణ ప్రజలు మోసపోకుండా ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అందుకు కారు గుర్తుపై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను చేవెళ్ల నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యుడిగా పంపించాలని పిలుపునిచ్చారు. కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో కలిసి బడంగ్పేట్ లో కార్నర్ మీటింగ్లో ప్రజలకు విశదీకరించారు. 10 నుండి 12 ఎంపీ సీట్లు గెలిపిస్తే కల్వకుంట్ల చంద్రశేఖర రావు చక్రం తిప్పుతారని సంచలన వాక్యాలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు రథం ఎక్కగానే మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని తెలంగాణ ప్రజలందరూ అనుకుంటున్నట్లు తెలిపారు. పోరాడితే తప్ప ఏదీ జరగదు తెలంగాణ శక్తి భారత రాష్ట్ర సమితి, తెలంగాణ బలం భారత రాష్ట్ర సమితి తెలంగాణ గలం, భారత రాష్ట్ర సమితి తెలంగాణ దళం అని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న పెద్దల మెడలు ఉంచాలన్న తెలంగాణ హైదరాబాద్ అభివృద్ధికి నిధులు రావాలన్న భారత రాష్ట్ర సమితి ఎంపీలు పార్లమెంటులో ఉండాలని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళ కాళ్లు మంచివి కావని వారు అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కరెంటు కష్టాలు తాగునీటి ఘోష మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే భారతీయ జనతా పార్టీ లాభపడుతుందని ఆయన ఆరోపించారు. హైదరాబాదులో వరదలు వస్తే మోడీ రూపాయి ఇవ్వలేదని గుజరాత్ కు మాత్రం వెయ్యిలకోట్లు తీసుకెళ్లారని ఆరోపించారు. గుడి కట్టడం తో ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ యాదాద్రి ఆలయం నిర్మించలేదా, దేవుళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం సమాంజమకాదన్నారు. ఆధునిక దేవాలయం కాళేశ్వరం నిర్మించారని రిజర్వాయర్లకు దేవుళ్ళ పేర్లు పెట్టారని మీకంటే ఎక్కువ దేవుళ్లను పూజించేది కేసీఆర్ అని పేర్కొన్నారు. బిజెపి వాళ్లు మనకు కట్టుబొట్టు నేర్పినట్లు బిల్డప్ ఇస్తారని వాళ్ళ కన్నా ముందు దేవుడు తెలియదా సంప్రదాయం తెలియదా అన్నారు. బిజెపి ఓడిపోయినా దేవుడికి జరిగే నష్టమేమీ లేదని మతం పేరిట రాజకీయం చేసే సన్నాసులకు కచ్చితంగా బుద్ధి చెప్పాలి అన్నారు. మైనార్టీలపై కాంగ్రెస్ది కపట ప్రేమ అని ఆరోపించారు. కాంగ్రెస్ కు మైనారిటీలపై ప్రేమ ఉంటే రంజాన్ థోఫా క్రిస్మస్ కానుకలు ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, మీర్పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్ ఏ భూపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో అభిమానులు యువకులు, గ్రామ మండల, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్

***మొదటిపేజీ తరువాయి...*** నాడు ఈ ప్రాంత ప్రజలకు తెలియని రంజిత్ రెడ్డిని కేసీఆర్ చెప్పారని ఎంపీగా గెలిపించుకున్నామని, ఎక్కడో అమెరికాలో ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకున్నామని అన్నారు. రెండు సార్లు బీఆర్ఎస్ కారు గుర్తుతో గెలిచిన వారు ఇప్పుడు మనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారన్నారు.వారికి ఈ ప్రాంత ప్రజలు ఓటుతో సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇటీవలి అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ నామరూపాలు లేకుండా చేస్తానన్నారని కానీ తెలంగాణ పదం వినిపిస్తే చాలు అందులో అందరికీ కేసీఆర్ కనిపిస్తారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ కి బహుమతిగా ఇద్దామన్నారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు అసత్య వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు.ఇరు పార్టీలు గ్యారంటీలతో సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి గెలిచారన్నారు. బిజెపి పార్టీ అక్షింతలు తీసుకొని ఇంటికి వచ్చి ఓట్లను అభ్యర్థిస్తున్నారని ప్రతి ఒక్కరికి దేవుని పైన నమ్మకం ఉంటుందని దాన్ని ఆసరాగా చేసుకుని ఓట్లను అభ్యర్థించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పి ప్రతి ఒక్కరూ ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ లో ప్రజా గొంతుకగా తెలంగాణ వాదాన్ని వినిపించేందుకు ఢిల్లీకి పంపించాలని పేర్కొన్నారు.

★ఎంపీగా సేవచేసే అవకాశం కల్పించండి ...

★కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో అందరి సహాయ సహకారాలు కావాలన్నారు. ఎంపీగా



గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. గత ఎంతో కాలంగా ఈ ప్రాంత ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. మీలో ఒకరిగా ఉంటూ చేవెళ్ల పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, రాష్ట్ర నాయకులు కాసాని విరేష్, అనిల్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి గట్టు రాంచందర్, రాందాస్ నాయక్, మండల నాయకులు కొత్త బలిజ రాజు, చౌడపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, మాజీ మండల అధ్యక్షుడు సారా శ్రీనివాస్, మండల నాయకులు మొగులయ్య, కృష్ణయ్య గౌడ్, వివిధ గ్రామాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి



***మొదటిపేజీ తరువాయి...***

ఈవీఎం లతో పాటు బ్యాలెట్ యూనిట్లు అదనంగా ఉండడంతో పాటు ఎన్నికల సామాగ్రి ఉన్నందున కూలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఈవిఎంల పంపిణీ రోజున అన్ని మౌలిక సదుపాయాలతో పాటు బట్టర్ మిల్క్ సమృద్ధిగా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను సందర్శించి ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలను రిటర్నింగ్



అధికారి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయని వారికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలనిఅధికారులకు సూచించారు. ముందుగా చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి శశాంక కు వికారాబాద్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జెడ్పి సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్ లు పుష్పగుచ్చాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఫెసిలిటేషన్ కేంద్రం నోడల్ అధికారి సాజిదా బేగం, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేందుకు.. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలి

**-సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి**



కడ్తాల్, మేజర్ న్యూస్ ( మే 07): ప్రజా సమస్యల పరి ష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి కోరారు. ఎన్ని కల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయించేందుకే ప్రజల పక్షాన ఆయా ప్రభుత్వాలపై బీఆర్ఎస్ పోరాడుతుందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం కార్యకర్తలతో కలిసి ఎల్.ఎన్.రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులు, దుకాణదారులను కలుసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్లమెంటులో తెలంగాణ వాణిని వినిపించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతోందని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, పట్టణ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు సిద్ధిగారి వెంకటేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ నాయకులు మూడ రవి, కంబాలపల్లి శ్రీకాంత్,గురిగళ్ళ కృష్ణ, శ్రీశైలం, వీరేష్, కరుణాకర్,ప్రశాంత్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండిలో 14మంది పేకాటరాయుళ్ళ అరెస్ట్

**-14 సెల్‌ఫోన్లు, 3కార్లు, ఒక ద్వచక్ర వాహనంతో పాటు ఒకలక్షా 2వేల600 నగదును సీజ్ - వివరాలు వెల్లడించిన కడ్తాల్ సి.ఐ శివప్రసాద్**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 07): కడ్తాల్ మండలం మైసిగండిలో సోమవారం మధ్యరాత్రి డబ్బును పందెంగా పెట్టి మూడు ముక్కలాట (పేకాట ) ఆడుతున్న 14మందిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఆమనగల్లు కోర్టులో హాజరుపర్చినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మైసిగండికి చెందిన వినోద్ అనే వ్యక్తి షెల్టర్ ఇవ్వగా మూడు ముక్కలాట ఆర్గనైజర్ సంతోష్‌సింగ్ హైద్రాబాద్‌కు చెందిన 18మంది ఉన్నట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కడ్తాల్ పోలీసులు దాడులు నిర్వహించి డబ్బును పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న 14మందిని అరెస్ట్ చేసి వారి నుండి మూడు కార్లు, ఒక హోండా యాక్టివా ద్విచక్ర వాహనంతో పాటు 14 సెల్‌ఫోన్లు, ఒక లక్షా 2వేల 600 రూపాయలను సీజ్ చేసినట్లు సి.ఐ వెల్లడించారు.ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బును పందెంగా పెట్టి పేకాట ఆడినా, చట్టాన్ని అతిక్రమించి ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు చేపట్టినా, వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొనబడుతాయని సి.ఐ శివప్రసాద్ హెచ్చరించారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలి

● రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శశాంక్



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న దృశ్యం.

తాండూరు మేజర్‌న్యూస్ (మే 07)ః పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శశాంక్ అన్నారు. పార్లమెంటరీ ఎన్నికల ఏర్పాట్లు, ఫెలిసిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి రిటర్నింగ్ అధికారి శశాంక్ పరిశీలించారు. ముందుగా తాండూర్ పట్టణంలోని సాయిపూర్ నెంబర్-1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను, ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలను రిటర్నింగ్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ... పార్లమెంటరీ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయని వారికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలనిఅధికారులకు సూచించారు. అనంతరం సెంట్ మార్క్ ఇంటర్నేషనల్ స్కూల్ లోని స్ట్రాంగ్ రూమును సందర్శించి ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి పర్యటనలో తాండూర్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, తహసిల్దారులు తారా సింగ్, కిషన్ నాయక్, మునిరుద్దీన్, వెంకటేశంలతో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# చెయ్యి చెయ్యి కలుపుదాం..
## రంజిత్ రెడ్డిని గెలిపిద్దాం..

● మన్నెగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ● డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మే 07)ః గడీల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా సంతలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మాజీ ఎంపీపీ భగవాన్దాస్ మాజీ సర్పంచ్ లు రామస్వామి అనంతరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, హాజీం పటేల్ సీనియర్ నాయకులు సుభాష్ నర్సింహారెడ్డి శ్రీనివాస్ గుప్తా రహీంఖాన్ జగన్ యువజన నాయకులు యాదగిరి గౌడ్ సురేందర్ గోవర్ధన్ నవీన్ అశోక్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వారెంటి లేని గ్యారెంటీలు ఇచ్చి మోసం చేసింది

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మే 07)ః కాంగ్రెస్ ప్రజలకు 6 గ్యారెంటీలు చూపి మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. కరెంటు పోయింది, కనీసం తాగునీరు ఇవ్వడం చేత కావడం లేదు. రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముభారఖ్ లాంటి పథకాలు అన్ని ఆపేస్తారు పెన్షన్ దారులు పోస్ట్ ఆఫీసు చుట్టూ చెప్పులు అరిగేదాకా తిరుగుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మరోసారి మోసపోతామన్నారు. కొండా, రంజిత్ రెడ్డి తాండూరుకు ఏమిచేశారో చెప్పి ఓటు అడగాలన్నారు. వెనుకబడిన కులాల కోసం పోరాడిన కాసాని జ్ఞానేశ్వర్‌కి మద్దతుగా ఉందామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, రామ్ లింగారెడ్డి, తుప్పుడు శేఖర్, శకుంతల, జీవరత్నం, ఎంపీటీసీ శాంతప్ప మాజీ జెడ్పిటిసి మాధవరెడ్డి, యాదప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు


కొడంగల్, మేజర్ న్యూస్ (మే 7): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎన్మెపల్లి గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ వడ్ల నాగమణి నర్సిములు చారి, నాయకులు బోయిని రాములు, వడ్ల రవీంద్రచారి, బోయిని జైపాల్, రాయికోటి నర్సిరెడ్డి, మంగలి హనుమంతు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం కొడంగల్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఈడిగి మురళిక్రిష్ణగౌడ్, పి.రాజశేఖర్ రెడ్డి, రాయికోటి వెంకట్‌రెడ్డి, బోయిని బాల్‌రాజ్, కుర్వ లక్ష్మప్ప, సంగెం రాములు, క్రిష్ణ, బోయిని రమేశ్, శెట్టి చంద్రశేఖర్, మల్లప్ప, బోయిని కిష్టప్ప పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి



యాలాల మేజర్ న్యూస్ (మే 07)ః మండల కేంద్రంలోని గోవిందరావుపేట్ గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు హస్తం గుర్తుపై ఓటు వేసి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. యాలాల మండలం నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మద్దతుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరు పెంచారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య, ఉపాధ్యక్షులు మోహిజ్, గోనోగరి శ్రీనివాస్(చిన్నా) కార్యదర్శి హైమద్ గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు మారుతి, యూత్ అధ్యక్షులు అశోక్ నాయి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాండూరు మండలంలో ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి పర్యటన : ఎమ్మెల్యే



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మే 07)ః నేడు తాండూరు మండలంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి పర్యటించనున్నారు. తాండూరు సిరిగిరిపేట్, అల్లపూర్ రాంపూర్- తండా వీర రెడ్డి పల్లి, జీన్ గుర్తి, సంకిరెడ్డిపల్లి, గుండ్ల మడుగు తండా, ఉద్దండపూర్, మైసమ్మ తండా, కోటబాస్పల్లి, ఐనెల్లి, గుంత బాస్పల్లి, మిట్ట బాస్పల్లి, కొత్లపూర్, సంగెం కలాన్ గ్రామాలలో పర్యటించనున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు.

# సంతలో బిఆర్ఏస్ పార్టీ నాయకుల ఎన్నికల ప్రచారం



దోమ, మేజర్‌న్యూస్ (మే 07)ః దోమ మండల కేంద్రంలో మంగళవారం సంత కావడం తో బీఅరెస్ పార్టీ నాయకులు కారు గుర్తు ప్రచారం చేశారు. దోమ మండల మాజీ సర్పంచ్‌ల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఖాజపాష,మార్కెట్ కమిటీ డైరక్టర్ శేకర్, వార్డ్ సభ్యులు రమేష్, మైను, బీఅరెస్ నాయకులు కొస్నం శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,పోలీస్ శ్రావణ కుమార్ రెడ్డి, డప్పు యాదయ్య అశోక్,టంకరి రాములు,తెలుగు అనంతయ్య,చోటు,హర్షద్,గోపాల్,నరహరి రెడ్డి,నర్సింహ రెడ్డి, తదితరులు ప్రచారంలో పాల్గొనికారు గుర్తు కు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు. సంతలో మంచి స్పందన లభించింది అని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



పరామర్శిస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజేశ్వరమ్మ

దోమ,మేజర్‌న్యూస్ (మే 07)ః దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన బోయిని గాయత్రి మంగళవారం మధ్యాహ్నం మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో లింగయ్య, లాలెందర్, మల్లేష్, రాములు ,అశోక్, శంకర్, అరవింద్, శ్రీనివాస్, యాదయ్య, శశికాంత్, కుటుంబసభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ 3వ సారి అధికారంలోకి రావడం ఖాయం

● బీజేపీ అభ్యర్థి డికే అరుణ



మాట్లాడుతున్న డీకే అరుణ

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 07)ః

మండలం లోని గోక పస్లోది బలం పేట్ బిచ్చల్ చంద్రకల్ గ్రామాల్లో బిజెపి అభ్యర్థి డీకే అరుణ ప్రచారం నిర్వహించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చట మూడవ సారి మోడీ ప్రభుత్వం దేశం లో ఏర్పాటు కాబోతుంది అన్నారు.ఆరు గ్యారంటీ పేరు తో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది అన్నారు. ఆరు గ్యారంటీలు హమాలు చేసిన తర్వాత నే కాంగ్రెస్ ఓట్లు అడగాలని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో బీజేపీ వస్తున్న ఆదరణ చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓర్చుకోలేక పోతున్నారు మోడీ పాలనా దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. కాంగ్రెస్ మహిళలకు నెలకు 2500ఇస్తా అన్నది ఇచ్చిందా అన్నారు.500కే సిలిండర్ అన్నది ఇచ్చిందా అన్నారు.

రైతులకు రేండు లక్షల రుణ మాపి చేస్తాం అన్నది చేసిందా అన్నారు.కాబ్బటి ప్రతి ఒక్కరు బీజేపీ కీ కమలం పువ్వు పై ఓటు వెయ్యాలని కోరారు.దేశం బాగుపడాలి అంటే మోడీ నీ మూడవ సారి అధికారం లో రావాలి అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు సతీష్ ప్రతాప్ రెడ్డి రాజవర్ధన్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూనమ్ చందు లావోటి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుగప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతి భవిష్యత్తు కోసమే.. బిజెపికి సంపూర్ణ మద్దతు

**-కాళ్ళ జగయ్య. బోడ ముత్యాలు -దేశ ప్రయోజనాల కోసం మోడీకి మరొకసారి అవకాశం ఇవ్వండి -కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్**



యాచారం మేజర్ న్యూస్ (మే 07): ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరొకసారి దేశ ప్రయోజనా ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మరిపెల్లి అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో డిఎస్ఆర్ ఫంక్షన్ హాలులో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్. మరియు వికలాంగుల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య మరియు బోడ ముత్యాలు మాట్లాడుతూ... రాష్ట్రంలో మాదిగల జాతి కోసమే భారతీయ జనతా పార్టీ తోటి పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పనిచేస్తున్నామని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏబిసిడి వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి తప్పిందన్నారు. అందుకని నరేంద్ర మోడీ మందకృాష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలకు గత 23 సంవత్సరాల నుండి ఏబిసిడి వరకు వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిందని సికింద్రాబాద్ గుర్తించింది అని అన్నారు. మోడీ ఇచ్చిన మాట ప్రకారమే బిజెపికి ఎమ్మార్పీఎస్ వికలాంగులు సంపూర్ణ మద్దతు పలికారు. యాచారంలో నేటి నుండి బిజెపి నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. .,.. మర్రిపల్లి అంజయ్య మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృాద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో అన్ని స్కాములే జరిగినాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కొంత మంది నాయకులు ఇప్పటికి జైల్లో ఉన్నారని గుర్తు చేశారు. కానీ మోడీ అభివృాద్ధి. దేశ ప్రతిష్టతను పెంచే ఆలోచనతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఏది ఏమైనా మరొక్కసారి మాదిగ జాతి కోసం ఏబిసిడి వర్గీకరణ హామీ నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మందకృాష్ణ మాదిగ తన మాదిగ జాతి కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి తమ హక్కుల కోసం పోరాడే వరకు వదిలిపెట్టరని ఆయన గుర్తించారు. ఎమ్మార్పీఎస్. బిజెపి నాయకుల మధ్య చిన్న చిన్న మనస్పర్ధలు ఉన్న కలిసిపోయే కార్యక్రమాన్ని దృాష్టిలో పెట్టుకొని సమిష్టి నిర్ణయం తీసుకున్నామని విలేకరులతో తెలిపారు. పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను మూడు లక్షల మెజార్టీతో కమలం పువ్వు వేటిసి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పురుషోత్తం. గోగిక ర్ రమేష్. శ్రీధర్. మాజీ సర్పంచ్ విజయ్ కుమార్. పత్తి కృాష్ణ. విషం శెట్టి సంతోష్ గుప్తా. మాజీ ఉపసర్పంచ్ పళ్లవు నరేష్. సిద్దాపురం శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ముమ్మరంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల ఇంటింటి ప్రచారాలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 07):లోక్‌సభ ఎన్నికల ప్రచార గడువు ముగింపు దశకు చేరుతున్న నేపథ్యంలో మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఇంటింటి ప్రచారాలను ముమ్మరం చేశాయి. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే గ్రామపంచాయతి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో స్థానికంగా సర్పంచ్, ఎంపిటిసి బరిలో ఉండాలనుకున్న ఆయా పార్టీల ముఖ్య నాయకులు పార్టీ ఫండ్ అందకున్నా సొంత డబ్బులు సైతం వెచ్చించి పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నర్సాయిపల్లిలో ఎంపిటిసిల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ్గుల ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అదే విధంగా మండల పరిధిలోని ఆర్కపల్లిలో తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, కిసాన్ సెల్ మండల మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏర్పుల బిక్కయ్య, ఏర్పుల శ్రీరాములు, తాజా మాజీ వార్డు సభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డిలు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా ఇర్విన్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదిమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందుగుల గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మి రాజు, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పందుల వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కపల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పుల బిక్కు, ఏర్పుల సుధాకర్, తోలు తిరుపతయ్య,కిషన్‌సింగ్, నర్సాయపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకుడు కొత్త గౌతంగౌడ్, అందుగులలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు రడంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ ఆధ్వర్యంలో..

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థ డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు మద్ధతుగా మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, విజయ డైరీ చైర్మన్ జెల్లా యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటువేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఇర్విన్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలత జంగయ్య యాదవ్, ఎంపిటిసి కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు కొప్పుల శివరాజ్ గౌడ్, ఈసం తుప్పలగౌడ్, పగడాల శ్రీశైలం, మాజీ ఎంపిపి పబ్బు లక్ష్మమ్మ యాదయ్యగౌడ్‌లు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా కలకొండలో మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గ్రామంలోని ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్నెపాక మహేష్, యూత్‌వింగ్ మండల ప్రధాన కార్యదర్శి పబ్బు శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొనగా ఇర్విన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జెల్ల శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కలకొండలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ వింగ్ మండల కోశాధికారి గోరెంట్ల మల్లేష్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## జనం కోసం...మన కోసం రంజిత్ రెడ్డిని గెలిపించాలి

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వై అమరేందర్ రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 07):జనం కోసం...మన కోసం చేవెళ్ల అభివృద్ధి కోసం మరొసారి గడ్డం రంజిత్ రెడ్డిని చేవెళ్ల ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు కంటెస్టెడ్ ఎమ్మెల్యే,పీసీసీ కార్యదర్శి యేలిమేటి ఆరేందర్ రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి కొత్తపేట్, నబీల్ కాలనీ,ఆల్ జుబేర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు అమరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ.జనం కోసం పాటుపడే నాయకుడు గడ్డం రంజిత్ రెడ్డి అని అన్నారు. చేవెళ్ల అభివృద్ధి జరగాలంటే గడ్డం రంజిత్ రెడ్డిని మరోసారి ఎంపీగా గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ భామ్, జగదీష్ గౌడ్, జగన్ గౌడ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు పాషా బాయ్ మహబూబ్,రాజు సింగ్, ఆన్సర్ భాయ్, అజిజ్ సల్మాన్, అబూబిన్ అలీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చిన్ననాటి బెత్తం దెబ్బలు గుర్తుకేసుకున్న విద్యార్థులు**



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 07): 1999-2000సం.. లోనీ పూర్వ విద్యార్థులు నాదర్గుల్ జిల్లా పరిషత్ ప్రాంగణంలో రజోత్సవ వేడుకలు జరుపుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోనిబడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మంగళవారం ఘనంగా జరిగింది. వివరాలలోరికి వెళితే 1999-2000 సంవత్సరంలో నాదర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సందడి చేశారు. ఇంగ్లీష్ హిందీ సైన్స్ టీచర్లు అంటే ఎంత భయం వారి ముందే చెప్పారు. ప్రస్తుతం ఒక్కొక్కరు ఒక్కొక్క వృత్తిలో సెటిల్ అయ్యారు. తమ ఉన్నతకి బాటలు వేసిన గురువులను మనస్ఫూర్తిగా ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు నాటి విద్యార్థులే నేటి తల్లిదండ్రులుగా తమ పిల్లలను వారి ఉద్యోగ వ్యాపారాలను పరిచయం చేసుకొని ఉల్లాసంగా ఆత్మీయులతో గడిపారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యండి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 07): గడపగడప తిరుగుతూ మోడీ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండినీ ఇంటింటి ప్రచారం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఉపాధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో ఐదో డివిజన్ వినాయక హిల్స్ ఫేస్ త్రీ లో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా చూడాలని యావత్ భారతదేశ ప్రజల ఆకాంక్షాన్నారు. మోడీ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించ్చారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,రఘుమా రెడ్డి, వెంకటరమణ, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, పుల్లారెడ్డి, యాదిరెడ్డి, శివ శంకర్ గౌడ్, మహేందర్, జయేందర్ రెడ్డి, వెంకటేష్ నాయక్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్,సహా పలువురు కార్యకర్తలు మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న.. చిల్లర మల్లర మాటలు మానుకో...



- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి ఆగ్రహం
- కార్పొరేటర్లు పార్టీ వీడుతున్న సమయంలో నిలువరించే ప్రయత్నం చేయలేదు
- బెంగళూరు మతాలబు ఏంటో ప్రజలకు తెలుపాలి
- ఆస్తులు కాపాడుకోవడానికే శతవిధాల ప్రయత్నం
- కాంగ్రెస్‌లోకి రావాడినికి మల్లన్న ప్రయత్నం చెయలేదా..?
- సునీత మహేందర్ రెడ్డి గెలుపు తథ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 07)ః మేడ్చల్ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మతిభ్రమించి చిల్లర మల్లర మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు కార్పొరేటర్లలో బీఆర్ఎస్ కోవర్టులున్నారంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమనని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని బీఆర్ఎస్ కి పని చేస్తున్నారని గాలి మాటలు మాట్లాడడం ఎంత వరకు సమంజసంమని, అసలు నీవు ఏ పార్టీలో ఉన్నవో తెలుపాలని కార్పొరేటర్లు కాంగ్రెస్ కి వెళుతుంటే కనీసం వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు కానీ బట్ట కాల్చి మీదేయడం మీకు తగదని హితవు పలికారు. తన తప్పులుకప్పిపుచ్చుకునేందుకు ఆస్తులు కాపాడుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు శతవిధాలా యత్నించి విఫలమైన మల్లారెడ్డి మతితప్పి ఏం మాట్లాడాలో తెలియక, ఎటూ పాలుపోక నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయి కి హుందాతనం కాదని, రాజకీయంగా ఎదుర్కోలేక దిగజారుడు మాటలుమానుకోవాలని హితవు పలికారు.

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, ఆరు గ్యారంటీలతో పేదలు, బడుగు, బలహీన వర్గాలు మరింత చేరువయ్యారని స్పష్టం చేశారు. భారత దేశ సమగ్రత, సుస్థిరతలను కాపాడేది కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవంతో అధికారం చేపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం తథ్యమని ఈశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు.

# బీజేపీ సీనియర్ నేత జనార్ధన్ రెడ్డిని కలిసిన విశ్వేశ్వర్ రెడ్డి

- తనకు మద్దతు ఇవ్వాలని కోరిన విశ్వేశ్వర్ రెడ్డి
- సానుకూలంగా స్పందించిన జనార్ధన్ రెడ్డి

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే07): గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసి 2 లక్షలకు పైగా ఓటు బ్యాంకు సాధించి చేవెళ్ల పార్లమెంట్ లో బీజేపీని ముందుకు తీసుకొచ్చిన బీజేపీ నేత బి. జనార్ధన్ రెడ్డిని మంగళవారం ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు . జనార్ధన్ రెడ్డి నివాసానికి స్వయంగా వెళ్లి సుదీర్ఘంగా చర్చించారు. 13న జరిగే ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి సహకరించాలని కోరారు. గతంలో మీరు చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ ఇంచార్జ్ గా పని చేసిన అనుభవం తనకు ఎంతో ఉపయోగ పడుతుందని మీరు అన్ని విధాలుగా తనకు సహకరించి గెలిపించే బాధ్యత తీసుకోవాలని కోరారు. దీనికి జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో తన వంతు పాత్ర పోషించి సహకరిస్తారని బిజెపి పార్టీ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పనిచేసే పార్టీని గెలిపించుకుందామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విశ్వేశ్వర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి కలయిక పట్ల బిజెపి నాయకుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. గతంలో పోటీ చేసిన నాయకుడు ప్రస్తుతం పోటీ చేసిన నాయకులు సమన్వయంతో పార్టీ కచ్చితంగా చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని గెలుస్తుందనే ధీమా బిజెపి నాయకుల్లో వ్యక్తం అవుతుంది. విశ్వేశ్వర్ రెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , బీజేపీ నాయకులు నవీన్ రెడ్డి, మల్లారెడ్డి, పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.



# పార్లమెంటరీ ఎన్నికలు సజావుగా, పకట్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శశాంక



పోస్టల్ బ్యాలేట్ ఎన్నికల విధానం తెలుసుకుంటున్న రిటర్నింగ్ అధికారి శశాంక



ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ తెలుసుకుంటున్న రిటర్నింగ్ అధికారి శశాంక.

పరిగి, మేజర్ న్యూస్ (మే 07)ః పార్లమెంటరీ ఎన్నికలు సజావుగా, పకట్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ , రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు. చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం పరిగి నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి రిటర్నింగ్ అధికారి శశాంక పర్యటించారు. ముందుగా పరిగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబర్-2 ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయని వారికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో 43 మంది పోటీ చేస్తున్న దృష్ట్యా 3 బ్యాలెట్ యూనిట్ లను సమకూర్చవలసి ఉంటుందని, బ్యాలెట్ యూనిట్లకు వరుస సంఖ్యలు వేయాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. అనంతరం పరిగి పట్టణ కేంద్రంలోని ఖేల్ ఇండియా సెంటర్ (మినీ స్టేడియం) లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూమును సందర్శించి ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి పర్యటనలో పరిగి నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వాసుచంద్ర, తహసిల్దార్ ఆనంద్ రావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

- మండల కాంగ్రెస్ నేతలు



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ శ్రేణులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 07)ఃకేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఉపాధి హామీకుల తో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేస్తే రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మండల నాయకులు సీనియర్ నాయకులు తమ్మలి రాంచంద్రయ్య, మోత్కూర్ వెంకటేష్ , రాంరెడ్డి, గోపాల్, వెంకటేష్, రాములు, వెంకటయ్య, వినోద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం.. ధర్మం కోసం బిజెపిని గెలిపించండి

జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మహిపాల్ ముదిరాజ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 07)ఃదేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ఈ జిల్లా కార్యవర్గ సభ్యులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పార్లమెంటు ఎన్నికలలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోని ప్రదల సుభిక్షంగా ఉండాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భాయ్ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య, పల్లె వెంకట్రాములు, పర్సాపురం వెంకట్రాములు, తిరుమలాపూర్ వెంకటయ్య, మాలే చెన్నయ్య, చాకలి భీమయ్య, గరుడ వాలంటరీ బైరం నరేష్, కాటనపల్లి ప్రవీణ్, ఎదుల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

★బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



ఆర్థిక సహాయం అందిస్తున్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (మే 07)ఃనిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఎత్తుకాల్వ తండాలో నేనావత్ బుగ్గమ్మ అనారోగ్యంతో మరణించారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న ప్రహ్లాద్ రావు తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నేతల ద్వారా మృతురాలి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా నాయకుడు రాజేందర్ నాయక్, టిక్యా నాయక్, లోకేష్, సీతారాం, సంజు, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ తెలంగాణలో రజాకారుల పాలనే

## ఎస్టీ యువకుడిపై పాతబస్తీ మూక దాడిపై అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 07): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే తెలంగాణ వ్యాప్తంగా ఒక వర్గం హిందువులపై దాడులకు దిగుతుందని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బి.యన్.రెడ్డి సాగర్ కాంప్లెక్స్ వద్ద పండ్లు అమ్మే పాతబస్తీకి చెందిన గంజాయి మూక దాడిలో తీవ్రంగా గాయపడిన గుర్రం గూడ కు చెందిన సభావత్ రాజు నాయక్ ను నిమ్స్ ఆస్పత్రిలో అందెల శ్రీరాములు యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... మూక దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక వర్గం అటవీక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడడం లేదని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో మతోన్మాదులు రెచ్చిపోతున్నారని అందుకు నిదర్శనమే మొన్న కర్ణాటకలో విద్యార్థిని హత్య అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక ఉప్పల్ చెంగిచెర్లలో హోలీ పండుగలో దేవుడి పాటలు పెట్టుకున్న మహిళలు గర్భిణీలు చిన్నారులపై మైనార్టీ వర్గం దాడులను అందేలా శ్రీరాములు గుర్తు చేసుకున్నారు. మంచిర్యాలలో హనుమాన్ మాల ధర్నాలో ఉన్న చిన్నారిని బడిలోనికి రానివ్వలేదని అన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నాటి భారత రాష్ట్ర సమితి రజాకారుల పాలన కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. హిందువులంతా తిరగబడి అల్లరి మూకలను తరిమి కొడతామని హెచ్చరించారు. బాధిత రాజు కుటుంబ సభ్యులను తల్లిదండ్రులను ఓదార్చారు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అందులో ప్రభుత్వం రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం ఆసుపత్రి ఖర్చులు భరించాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన వారిలో బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి గుర్రం గూడ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి సహా బాధితుల బంధువులు ఉన్నారు.

# కందుకూరులో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 07): ఒకవైపు ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతున్న వేళా బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలతో కందుకూరులో బీఆర్ఎస్ శ్రేణులు ఖాళీ అవుతున్నారు. మంగళవారం జబ్బార్ గూడ బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ యాచారం సుగుణమ్మ, పెద్దమ్మ తండ ఉప సర్పంచ్ రేఖ్య నాయక్ సుమారు 20 మంది బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గుమ్మడ వెల్లి తండ నుండి 20 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ధన్నారం గ్రామం నుండి తెలంగాణ ఉద్యమకారుడు ,శ్రీనివాస్ ముచర్ల గ్రామం నుండి 25 మంది కార్యకర్తలు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మ రెడ్డి సమక్షంలో కందుకూరు మండల జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ప్రచార కమిటీ మెంబెర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలోబీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి పార్టీలో యాచారం సుధాకర్,లక్ష్మణ్ నాయక్,కుమార్ నాయక్,సభవత్ గోపాల్ నాయక్, శ్రీకాంత్ నాయక్, సాయి నాయక్, శివ నాయక్, రామవత్ సంతోష్ నాయక్,నితిన్ నాయక్ , శ్రీధర్ నాయక్,రవి నాయక్,కేతావత్ హరి నాయక్, తేజ కిరణ్ నాయక్, విజయ్ నాయక్, రాు నాయక్, వెంకటేష్ నాయక్,రాకేష్ నాయక్, దినేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్, మాజీ మండల అధ్యక్షులు సభవత్ కృాఎష్ణ నాయక్,వైస్ ఎంపీపీ శమంతా ప్రాకర్ రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రెడ్డి, ఇంజమూరి రాంచంద్రరెడ్డి, మీడుదల శేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, సత్తినేని వెంకట్రామ్ రెడ్డి,కో –ఆప్షన్ మెంబెర్ సులేమాన్,అనేగౌని పాండు గౌడ్, లచ్య నాయక్, అందుగుల సత్యనారాయణ ,మాజీ ఉప సర్పంచ్ ఏకుల మహేందర్,ఎగ్గిడి జగదీశ్,కంబాల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి కాట్రవత్ రాంలాల్, ఉండేలా కిరణ్ కుమార్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెలను పార్టీ శ్రేణులంతా స్వాగతించాలి

## నేటి సాయంత్రం 6గంటలకు మాడ్గులకు రానున్న వెన్నెల : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 07): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ప్రజా యుద్ధనౌక దివంగత గద్ధర్ కుమార్తె వెన్నెల బుధవారం సాయంత్రం మాడ్గుల మండల కేంద్రానికి రానున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారమే లక్ష్యంగా పార్లమెంట్ పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడ్గులలో వెన్నెల పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈమేరకు మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్‌ను ఆధరిస్తున్నట్లు తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంగా సాగించిన అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకు విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లు కాంగ్రెస్‌పై బురదజల్లజూస్తున్నా ప్రజలు వారి మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు అమలవుతుండగా ఉమ్మడి జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిందని, జూన్ 4 అనంతరం కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిలతో పాటు గ్యారెంటీ పథకాలు అమలవుతాయని బికెఆర్ వివరించారు. బుధవారం మాడ్గుల మండల కేంద్రానికి విచ్చేస్తున్న గద్ధర్ కుమార్తె వెన్నెలకు స్వాగతం పలికి కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొనేందుకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాళ్ళు, కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సెల్ కమిటీలన్ని తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 07): తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సూరసాని సురేందర్ రెడ్డి లు కోరారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ మంగళవారం అగర్మియగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో గడప గడప ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పరిచిన బీఆర్ఎస్ పార్టీ కే ఓటు వేయాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 3 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేక వచ్చిందని, కరెంట్ కోతలు ప్రారంభం అయ్యాయి, 6 గ్యారంటీల అమలులో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి,మాజీ ఉపసర్పంచులు కొండల్ రెడ్డి,హబీబ్,దర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతికి కృషి చేసే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్

### శ్రీరామ కాలనీలోఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 07):బీసీల అభ్యున్నతికి కృషి చేసే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీరామ కాలనీ ప్రజలను కోరారు జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామకాలనీ 18వ వార్డు ఇన్చార్జి గుండు నర్సింగ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాజకీయాలకతీతంగా బీసీలు ఏకమై చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీ ప్రజలను కోరారు.కాంగ్రెస్, బీజేపీలు చేసే కుట్రలను శ్రీరామ కాలనీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని కాలనీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌసుద్దీన్, సాయి,శివ, హనుమంతు,వనజ,నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నంది వనపర్తిలో సొంతగూటికి చేరుకున్న బిజెపి సీనియర్ నాయకులు

### ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగి కార్ రమేష్



యాచారం మేజర్ ( న్యూస్ మే 07): మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో సొంత గూటికి చేరుకున్న బీజేపీ సీనియర్ నాయకులు నారెట్ల లక్ష్మారెడ్డి. రాచర్ల రవీందర్. ముకుందం గారి మోహన్ రెడ్డి. పోలోజ్ రవీంద్రచారి. ముక్తాల్ గణేష్. ముక్తాల్ వెంకటేష్ .ఓరుగంటి వెంకటేష్. ఓరుగంటి కృాఎష్ణ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరిక ర్ రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాదు.. దోమలగూడలో బూర నర్సయ్య గౌడ్ నివాసములో బిజెపి పార్టీలో చేరారు. వారికి శాలువ కప్పి ఆహ్వానించి స్వాగతం పలుకారు. మంగళవారం అనంతరం రాచర్ల రవీందర్ మాట్లాడుతూ.. బిజెపి పార్టీలో చేరినందుకు భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలువు కోసం కృాఎషి చేస్తామని అన్నారు. నంది వనపర్తి లో బిజెపిని పూర్వ వైభవం తీసుకొస్తామని అభ్యర్థితో మాట్లాడారు. దేశంలో మూడవసారి నరేంద్ర మోడీ గెలువు కోసం కృాఎషి చేస్తానని చెప్పారు. నంది వనపర్తి గ్రామాన్ని స్థానిక సంస్థల్లో సర్పంచ్ ఎంపీటీసీ కైవాసం చేసుకోవడానికి బిజెపి నాయకులు. కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అభ్యర్థికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారెట్ల వెంకటరెడ్డి. పాండరి. బ్రహ్మచారి. మాజీ సర్పంచ్ విజయ్ కుమార్. వంగూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు

● చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగరాలి ● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





యాలాల మేజర్ న్యూస్ (మే 07)ః మండలం పరిధిలోని, యాలాల, రాఘవపూర్ పలు గ్రామలలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు నయా జోష్ నింపారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఈవీఎం మిషన్ లో 1వ నంబర్ మీద నొక్కి కారు గుర్తుపై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినతీరును వివరిస్తూ కాంగ్రెస్ బీజేపీ వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ మొదటి వరుసలో 1వ క్రమసంఖ్య కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలకు వివరించారు.

గత కెసిఆర్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు రైతులకు ప్రజలకు అమలుచేసిన రైతుబంధు 24గంటల కరెంటు, కల్యాణలక్ష్మి,షాదీముబారక్ ఇంటింటికి మంచినీరు రైతుల ధాన్యం కొనుగోలు కేసీఆర్ కిట్టు, పెన్షన్లు, ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కనీసం గత కేసీఆర్ ప్రభుత్వం కొనసాగించిన పథకాలను కూడా అమలు చెయ్యట్లేదు కాబట్టి కాంగ్రెస్ బీజేపీ లను నమ్మి మళ్ళీ మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ నర్సిములు, యాలాల నాగారం పందు గౌడ్, సీనియర్ నాయకులు బస్వరాజ్, కొప్పుల యాదప్ప, మలిగేరి నరసింహులు, శ్రీధర్, ప్రభాకర్, కొత్త శ్రీనివాస్, అశోక్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

చేవెళ్ల గడ్డపై రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

యాలాల్, మేజర్‌న్యూస్ (మే 07)ః తాండూరు పట్టణంలో యాలాల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో యాలాల మండలం నుంచి వివిధ గ్రామలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మే 13న జరిగే కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని చేవెళ్ల గడ్డపై భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు పథకలు అమలు చేస్తున్న అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటి ఫలాలను చూసిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విశ్వనాథ్ పూర్ మాజీ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ శరణప్ప, బసిర్మియాతండా, నుంచి చందర్ నాయక్, రతన్ నాయక్, బొమ్మ నాయక్ తండా నుంచి రవి నాయక్ భోజ్యా నాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, యాలాల సహకార సంఘం ఛైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తంరావు, మాజీ జడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్, గురురాజ్ జోషి, హన్మంత్ ముదిరాజ్, యువ నాయకుడు శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్, బడెంపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం



రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (మే 07)ః దోమ మండలపరిధిలో ని మోత్కూర్, బడేంపల్లి గ్రామాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10 యేండ్లు అధికారంలో ఉండి మోడీ, కెసిఆర్ ఇద్దరు మనల్ని సర్వనాశనం చేశారన్నారు. పేదల బతుకులు మారాలని తీసుకువొచ్చిన రిజర్వేషన్ తీసివేయటానికి బీజేపీ కంకణం కట్టుకుందన్నారు. దేశ సంపదను కొల్లాగొట్టి 50 మంది దనికులకు కట్టబెట్టి పేదల జీవితాలను నాశనం చేయటానికి శత విధాలా ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు సోనియా గాంధీ నాయకత్వంలో అందరికి ఇండ్లు ఇచ్చామని ఇప్పుడు గ్రామాలలో పేదలు పని చేస్తున్న ఉపాది హామీ పథకాన్ని తెచ్చామని, ఇప్పుడు మళ్లీ అందరికి ఇండ్లు ఇస్తామని, గ్యాస్ సిలిండర్ 500లకు ఇస్తున్నామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరంట్ ఇస్తున్నామని, ఆగస్టు 15తారీకు రైతులకు 2లక్షల రూపాయల రుణమాపి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యాదవారెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఆనంద్, షబ్బీర్, అంతి రెడ్డి, వెంకట్ నాయక్, శాంతకుమార్, జిల్లా గ్రంథాల డైరెక్టర్ యాదయ్య గౌడ్, బడేంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజు, ప్రేమ్ సింగ్, వెంకట్ రెడ్డి మాజీ సర్పంచులు ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.



# రాకొండ దళితవాడలో త్రాగునిటీ సమస్య వెంటనే పరిష్కరించాలి

★ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



దోమ, మేజర్‌న్యూస్ (మే 07)ః దోమ మండలపరిధిలో ని రాకొండ గ్రామంలోని దళిత వాడాలో గత నెలలు రోజుల నుండి త్రాగునిటీ సమస్యతో దళితులు బాధపడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షులు, ఎహ్. సత్యయ్య, కార్యదర్శి,రఘురాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాకొండ గ్రామంలో పైన ఉన్న దళిత వాడాలో గత రెండు నెలలుగా త్రాగునీరు లేక దళితులు ఇబ్బందులకు గురౌతున్నారు. పొద్దున్న పూట అరకొర వచ్చే మిషన్ భగీరథ ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి రవి కి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదుఅన్ని .దళిత వాడపై దళితులపై పంచాయితీ కార్యదర్శి వివక్ష చూపుతున్నాడని అన్నారు. అక్కడ పాడైపోయిన బోరు బాగుచేయ్యమంటే గ్రామపంచాయితీలో డబ్బులు మీకే ఇస్తా మిరే రిపేర్ చేయించుకోండి అని హేళనగా మాట్లాడుతారని అన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి దళిత వాడాలోని త్రాగునిటీ సమస్య పరిష్కరించాలని లేకపోతే పంచాయితీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని అధికారుల ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండి . శ్రీనివాస్,పెద్ద శ్రీనివాస్, చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశం సుభిక్షంగా ఉంటుంది

భాజపా యువమోర్చ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 07)ః భారతదేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ పాలన మళ్ళీ రావాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం కోసం, దేశ ఉజ్వళ భవిష్యత్తు కోసం అలుపెరగక, నిస్వార్థంగా సేవలందిస్తున్న నరేంద్ర మోడీ పాలన అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. మోడీ పరిపాలనా భారత్ ఎన్నో సంక్లిష్ట స్థితిగతులను అధిగమించి శక్తి వంతంగా మారుతోందని అన్నారు.భావి తరాలు భాగుపడాలన్నా, అభివృద్ధి చెందిన దేశంగా దేశం కీర్తి గడించాలన్నా మోడీ నాయకత్వం తప్పనిసరన్నారు. అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో మరింత మట్టిగరుస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయ కర్త రాస వెంకటేష్, పార్టీ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, నాయకులు జయపాల్ రెడ్డి, గీత రామ్, రాము యాదవ్ తో పాటు కార్యకర్తలు, అభిమానులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి గెలుపు తథ్యాం

● కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ● పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లో గడపగడపకు జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 07)ః మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు తథ్యంమని పీర్జాదిగూడ 25 వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని కారుగుర్తుకు ఓటు వేసి అత్యదిక మేజారిటీతో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను ఓట్లను అభ్యర్థించారు. డివిజన్ కార్యాకర్తలు కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల మార్పుపై వికారాబాద్ జిల్లాపై సీఎం వైఖరి చెప్పాలి

● జిల్లా ఉంటుందా లేదా...? ● ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం ఎందుకు ప్రశ్నించలేదు

● మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



పరిగిలో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (మే 07)ః కొత్త జిల్లాల మార్పు ప్రకటనతో వికారాబాద్ జిల్లా ప్రజలు ఆందోళనలో ఉన్నారని జిల్లాల మార్పుపై వికారాబాద్ జిల్లా ఉంటుందా లేదా జిల్లా ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి తమ వైఖరిని ప్రకటించాలని మాజీ మంత్రి సబితా రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు గత ప్రభుత్వంలో కేసీఆర్ ఆయంలో అభివృద్ధి ఏ విధంగా జరిగిందని ఈ ఐదు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను గుర్తించి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. చెవిలో నియోజకవర్గం గాల బీసీల టికెట్ కేటాయించాలని బీసీ లందరూ ఏకతాటిపల్లి నుంచి కాసాని జ్ఞానేశ్వర్ లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కెసిఆర్ బస్సు యాత్ర ద్వారా ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జేపీ పార్టీ కేవలం మతం పేరుతో ఓట్ల అడుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇందుకు జాతీయ హోదా కల్పించలేదని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డి రంజిత్ రెడ్డి పార్లమెంట్లో ఆలమూరు రంగారెడ్డి పై ఎందుకు గొంతెత్తి ప్రశ్నించలేదని ప్రశ్నించారు. పార్లమెంటులో గలం వినిపించాలన్న ప్రజా సమస్యలపై ప్రశ్నించాలన్న కేవలం టిఆర్ఎస్ నాయకుల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రశ్నించడం, పోరాటాలు చేయడం, సాధించడం వంటివి కేవలం కేసీఆర్ వల్లనే సాధ్యమవుతుందన్నారు. కెసిఆర్ పాలను ఒక సిస్టం ద్వారా సిద్ధం చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పరిపాలన మొత్తం అస్తవ్యస్తంగా చేసిందని ఆరోపించారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ బీ ఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.... బీసీలకు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లను కోరారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్గా సేవలందించిన తనను ఆదరించాలని కోరారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు ప్రాధాన్యతను ఇచ్చిన కేసీఆర్ కు పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా అందించాలని సూచించారు. తనను గెలిపిస్తే పార్లమెంటులో ప్రజా సమస్యలపై గలమెత్తి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో గత రెండు పర్యాయాలుగా గెలుపొందిన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు రంజిత్ రెడ్డి ఇద్దరు కూడా ఒకరు టిఆర్ఎస్ నుండి గెలుపొందిన అభ్యర్థులు అని గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా కూడా టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు స్వాగతం పలుకుతూ బ్రహ్మరతం పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలన అబద్ధపు పాలనా అని తమైన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని తెలుసుకున్నారని ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల బీసీ లందరితోపాటు ప్రజలందరికీ మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలి చైర్మన్ స్వామిగౌడ్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి, బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గట్టు రామచంద్రరావు, పరిగి ఎంపిపి అరవింద్ రావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ శివనోళ్ళ భాస్కర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సురేందర్, నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఎదిరే క్రిష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ - రిటర్నింగ్ అధికారి 10- చేవెళ్ళ పార్లమెంట్ శశాంక



పోస్టల్ బ్యాలెట్ వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

తాండూరు మేజర్ న్యూస్ (మే 07)ః పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శశాంక్ అన్నారు. పార్లమెంటరీ ఎన్నికల ఏర్పాట్లు, ఫేలిసిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి రిటర్నింగ్ అధికారి శశాంక్ పరిశీలించారు. ముందుగా తాండూర్ పట్టణంలోని సాయిపూర్ నెంబర్-1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను, ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలను రిటర్నింగ్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ... పార్లమెంటరీ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయని వారికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం సెంట్ మార్క్ ఇంటర్నేషనల్ స్కూల్ లోని స్ట్రాంగ్ రూమును సందర్శించి ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి పర్యటనలో తాండూర్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, తహసిల్దారులు తారా సింగ్, కిషన్ నాయక్, మునిరుద్దీన్, వెంకటేశంలతో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ఉల్లంఘనపై సీ-విజిల్

● పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా
● వంద నిమిషాల్లోనే చర్యలు
● జిల్లా వ్యాప్తంగా 103 ఫిర్యాదుల పరిష్కారం
● జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 07)ః బాధ్యతగల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలనుకుంటే సి-విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. ఎన్నికల కమీషన్ రూపొందించిన సి - - విజిల్ ను మొబైల్ లో గూగుల్ ప్లే-స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని,మొబైల్ నందు నెంబర్ ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి తదుపరి ఓటిపి వస్తుందని దానిని నమోదు చేస్తే సి - విజిల్ యాప్ సిద్ధమైనట్లే అని, దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దేనిపైనైనా ఫిర్యాదు చేయొచ్చని సి- విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లను ప్రలోభ పెట్టిన,మద్యం సరఫరా చేసిన,నేర పూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసిన, లెక్కకు మించిన ఖర్చు చేసిన, మతపరమైన ప్రసంగాలు చేసిన, ఫిర్యాదులపై తాజాగా ఫోటోలు తీసి మరియు వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదా వీడియో, తీసి యాప్ లో



అప్లోడ్ చేయాలన్నారు.

**100 నిమిషాల్లోనే చర్యలు:**

...100 నిమిషాల లోపే ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫిర్యాదులను చేసిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుందని,తదుపరి ఐదు నిమిషాలలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన ఎఫ్.ఎస్. టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**24 గంటలు పర్యవేక్షణ:**

.. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి - విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.సి-విజిల్ లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలని,తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాలు లేకుండా ఉండటం వలన సమయం వృధా చేయటం జరిగిందని, క్రితం లో ఇలాంటి పొరపాట్లు గమనించడం జరిగిందన్నారు. కావున ఆధారాలు పక్కా రుజువులతో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేయాలని తెలిపారు.

**జిల్లా వ్యాప్తంగా 103 ఫిర్యాదులు పరిష్కారం:**

..జిల్లావ్యాప్తంగా ఈ రోజు వరకు సి- విజిల్ యాప్ ద్వారా 103 కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



కుల్కచర్ల,మేజర్ న్యూస్ (మే 07)ః గుర్తుతెలియని మహిళ మృత దేహం లభ్యమైన ఘటన కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన విరాల ప్రకారం... కుల్కచర్ల మండలం పరిధిలోని అనంతసాగర్ అడవిలో ఓ మహిళ మృతదేహం పూర్తిగా కూలిపోయి పడి ఉండగా అటు వైపు మేకలను మేపటానికి వెళ్ళిన కాపర్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రియాంక గాంధీ సభకు భారీ జన సమీకరణ

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ముఖ్య నాయకులు

తాండూరు మేజర్న్యూస్ (మే 07)ః ఈ నెల 11న ఉదయం 11 గంటలకు ప్రియాంక గాంధీ జన జాతర సభ కు విచ్చేయుచున్న సందర్భంగా మంగళవారం వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి . రాం మెహన్ రెడ్డితో కలిసి సభ స్థలంను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం లో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో మంచి స్పందన వస్తుందని రంజీత్ రెడ్డికి మద్దతు గా జన జాతర సభకు భారీ మొత్తంలో జన సమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

యాలాల మేజర్ న్యూస్ (మే 07)ః మండల పరిధిలో కోకట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జోగు కృష్ణ ఉప సర్పంచ్ కర్నీ నరేష్ మాజీ ఎంపీటీసీ అరెకెల హన్మప్ప,ప్యాట పురుషోత్తం మైనారిటీ వెల్పర్ అసోసియేషన్ అధ్యక్షులు జావీద్,నరేందర్ రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ కార్యక్రమం మాజీ ఎంపీపీ కొకట్ కర్ణం పురుషోత్తంరావు, పెద్దేముల జడ్పీటీసీ ధారాసింగ్,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు తిమ్మాయి పల్లి భీమయ్య,ఎమ్మెల్యే కుమారుడు శివారెడ్డి, అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలి

**● బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి ● బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు భూమోళ్ల కృష్ణయ్య**



వికారాబాద్,మేజర్‌న్యూస్(మే07): కాంగ్రెస్,బీజేనీ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ,ప్రజల మనిషి ,కాసాని జ్ఞానేశ్వర్‌ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,బిఆర్‌టియు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు భూమోళ్ల కృష్ణయ్య తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన వికారాబాద్ పట్టణంలో,మండల పరిధిలోని జైదుపల్లి ,సర్పంన్‌పల్లి గ్రామాలలో కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా,పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో ఎంపీలుగా పనిచేసిన పెద్దలు చేవెళ్ల పార్లమెంటు అభివృద్ధి కోసం ఏం చేశారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ,420 హామీలను, అమలు చేసి ప్రజలను ఓట్లు అడగాలన్నారు.బిజెపి పార్టీ ఈ దేశంలో మత రాజకీయాలు చేయడం తప్ప ,నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో గాని, పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేయడంలో గాని, విద్య , వైద్య రంగాలను అభివృద్ధి చేయడంలో గాని, పట్టణ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో గాని, ఏమైనా కృషి చేశారా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకి అప్పనంగా అమ్మిందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి పార్టీ మతకల్లోలాలు సృష్టించడం ,మైనార్టీల రిజర్వేషన్లు తొలగిస్తామనడం ,దళితుల ,గిరిజనుల ,రిజర్వేషన్లు తొలగిస్తామనడం ,ఈ దేశంలో మత రాజకీయాలు చేయడం , తప్ప ఇంకో మంచి పని, చేయలేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్రాన్ని 9 సంవత్సరాలుగా అనేక రంగాలలో అభివృద్ధి చేస్తూ, ప్రజలకు మంచి పనులు చేశారని, రైతులకు ఉపయోగపడే పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించారని , రాష్ట్రంలో శుద్ధి చేసిన మంచినీరు నల్లల ద్వారా ఇంటింటికీ అందించారని అన్నారు. పేద బిడ్డల పెళ్లిలకి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లక్ష 116 రూపాయలు అందించారని ఆయన అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు దాదాపు 1500 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు.ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని కోరుకుంటున్నారని తెలపారు.కేసీఆర్ పథకాలు మళ్లీ అమలు కావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు, టెలికం అడ్వైజరి బోర్డ్, మాజీ సభ్యులు ఉనీగూరు కృష్ణ, సర్పన్‌పల్లి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్ భర్త ఫకీర్ ఖాన్, ఉప సర్పంచ్ బాల్‌రాజ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య ,పార్టీ నాయకులు సత్తయ్య, వెంకటయ్య , షరిపోద్దిన్ ,అనంతయ్య , నర్సింలు,జహంగీర్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

**మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ**



వికారాబాద్,మేజర్‌న్యూస్(మే07):భారతీయ జనతా పార్టీ బలపరిచిన చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి కానుకగా ఇస్తామని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు, అడ్వకేట్ పి. ఆనంద్ అన్నారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి ఘనంగా గెలిపించే విధంగా దానికి మాదిగల మద్దతు తప్పనిసరని అన్నారు. 70 ఏళ్ల పేదరికం 30 ఏళ్ల పోరాటం అనే అంశాలపై మాదిగ, మాదిగ ఉప కులాలు కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఉన్నతమైన ఆలోచన విధానంతో మాదిగలు నిర్వహించుకుంటున్న వేదికపై కొచ్చి మీ సమస్యకు పరిష్కారం చూపించని రాజకీయ నాయకులు చేసిన తప్పుకు రాజకీయ నాయకుడైన నేను క్షమాపణ చెప్తూ ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. వెనువెంటనే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఏడుగురు ధర్మాస నుండి ఏర్పాటు చేయించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగే విధంగా సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. అది రేపు మాపో ఫలితాలు వెలబడనుంది ఈ క్రమంలో మాదిగలంతా నరేంద్ర మోడీ గారికి అండగా ఉండాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాదిగల అందరికీ పిలుపునివ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇంత అన్యాయాన్ని దూరం చేయబోతున్న నరేంద్ర మోడీకి అండగా ఉండి ఓటేస్తే రుణం తీర్చుకున్న వాళ్ళంగా మిగిలిపోతామని లేనిచో ద్రోహులుగా మిగిలిపోతామని చెప్పారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలోని బంట్వారం మండలంలో సల్బత్తాపూర్, వెంకటాపూర్, మండల కేంద్రం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానేం నరసింహ మాదిగ, భారతీయ జనతా పార్టీ సల్వాత్తాపూర్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు శ్రీనివాస్, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు బాబురావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ సరదా ప్రాణం తీసింది



మృతుని కోసం గాలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 07) : సరదాకు సెల్ఫీ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు క్రషర్ గుంతలో పడి ఓ ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందిన ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడ లోని క్రషర్ వద్ద మంగళవారం జరిగింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుకు చెందిన యశ్వంత్ కొర్రెముల పంచాయతీ పరిధిలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం మరో ముగ్గురు మిత్రులతో కలసి అన్నోజిగూడ లోని క్రషర్ గుంత వద్దకు చేరుకున్నారు. అక్కడ సరదాగా ఫోటోలు దిగటంతో పాటు అందరు కలిసి సెల్ఫీ దిగుచుండగా యశ్వంత్ ప్రమాదవశాత్తు నీటిలో పడ్డాడు. దీంతో తోటి మిత్రులు కాపాడేందుకు ప్రయత్నించినా పలితం లేకపోగా నీటిలో మునిగి పోయాడు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చేపట్టారు. ఎస్సై నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నీట మునిగిన యశ్వంత్ కోసం రాత్రి వరకు ప్రయత్నించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోసులు తెలిపారు.

**క్రషర్ యజమాని నిర్లక్ష్యం వల్లే ఘటన**

అన్నోజిగూడలోని క్రషర్ గుంతలో పడి ఇప్పటికే చాలా మంది యువకులు ఈత కోసం, సెల్ఫీలు, ఫోటోలు దిగుతు మృతి చెందారని, ఇంత జరిగిన కనీస జాగ్రత్తలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా



అన్నోజిగూడ క్రషర్ గుంతలో పడి మృతి చెందిన యశ్వంత్(ఫైల్ ఫోటో).

వ్యవహరిస్తున్న క్రషర్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. క్రషర్ గుంతలను పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన క్రషర్ యజమానిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు.చుట్టు ముళ్ల కంచే, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి క్రషర్ గుంతలోకి యువత వెళ్ళకుండా చర్యలు తీసుకునేందుకు చుట్టు ముళ్ల కంచే ఏర్పాటు చేయటంతో పాటు ప్రమాద సూచిక బోర్డులు పెట్టినట్లు ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు. గోడ దూకి లోనికి వెళ్లినట్లు చెప్పారు.

# కారు దిగి హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు



తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 7): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో రుద్రారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బి.హన్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఎన్.నర్సిములు, జీ.చిన్న హన్మయ్య, బి.శివప్పతో పాటు 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి తిరుపతిరెడ్డి కండువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, అంబయ్యగౌడ్, సాయిలు, శివప్ప, సంజీవ్, ప్రకాశ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రేశ్వర స్వామి పూజకు హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



వీరభద్రేశ్వర స్వామి పూజకు హాజరైన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు.

కోటపల్లి, మేజర్ న్యూస్( మే 07):
వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి పొలం వద్ద వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ప్రతిసారి వైభవంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ పూజా కార్యక్రమానికి మంగళవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి అంజయ్య, సమ్మయ్య, మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు బందయ్య, సానం కృష్ణ, మైపాల్ రెడ్డి,దారాసింగ్ తదితరులు ఉన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేపిన ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరాంచౌహన్



బిజెపి ప్రచార నిర్వహిస్తున్న ఏఐటిఎఫ్ ఉపాధ్యక్షుడు జానకి రాంచౌహన్.

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మే07): కరోనా కష్టకాలంలో ప్రజలందరినీ ఆదుకున్న నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకి రాం చౌహన్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విశ్వ గురువుగా ప్రపంచ దేశాలు కొనియాడుతున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ అని ఆయన మరోసారి ప్రధాని కావాలంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిపారు.కేంద్రంలో నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్ది దారులను,కొత్త ఓటర్లను కలుస్తూ ముమ్మర ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు మైపాల్ ముదిరాజ్, నాయకులు శ్రీనివాస్, మహిపాల్, వెంకటేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ప్రధాన మంత్రి మోడీ కావాలంటే... కమలం గుర్తుకు ఓటు వేయండి

## మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్



కీసర,మేజర్ న్యూస్(మే,07): మళ్ళీ ప్రధానమంత్రి మోడీ కావాలంటె కమలం గుర్తుకు ఓటేయ్యాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం రాత్రి ఈటెల రాజేందర్ కీసర లో కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసేందుకు అధికారంలోకి వచ్చిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 100 రోజుల పాలనలో మోసం తప్ప చేసిందేమీ లేదని అన్నారు.రైతులకు 2 లక్షల రుణ మాపి చేయలేదని,ప్రతి మహిళలకు నెలకు 2500 రూ.లు ఇవ్వలేదని,రైతు భరోసాలో ఇప్పటి వరకు హామీ ఇచ్చిన 15 వేల రూపాయలు,అదనందగా పంటపై 500 రూ.ల బోనస్ ఇవ్వలేదని, మహిళలకు 4000 పింఛన్ ఇవ్వలేదని,6 గ్యారెంటీ లు 66 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి మోసం చేసిందు తప్ప ఏమీ చేయ లేదని అన్నారు.కీసర మండల ప్రజానీకం ఇదంతా గమనించండని పేర్కొన్నారు.వచ్చే 13వ,తేదీ నాడు ఎన్నికల లో కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి ప్రధాని నరేంద్రమోడీ ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కీసర మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్,జిల్లా రూరల్ అధ్యక్షుడు పటోళ్ల విక్రమ్ రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఘట్కేసర్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, జిల్లా రూరల్ ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్,బోడ శ్రీనివాస్ రావు, కీసర మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి లు కోలా బాల్ రాజ్,వంగేటి బాపి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా,మండల అనుబంధ కమిటీల,వివిధ మోర్చాల పాదాదికారులు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు



శామీరేపేట, మేజర్ న్యూస్ (మే 07) : మాస శివరాత్రి పూజలను ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి మండల కేంద్రం శామీర్‌పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో రామకృష్ణ శర్మ స్వామి వారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్‌పేటకు చెందిన భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



# బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందింది

## ఇంటింటి ప్రచారంలో ఎంపీపీ ఎల్లుబాయి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 07) : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని శామీర్‌పేట ఎంపీపీ ఎల్లుబాయిబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం శామీర్‌పేటలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లుబాయి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలు ఒకటి సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచుతారని చెప్పారు. రాష్టానికి ఇప్పటివరకు కేంద్రం లోని బీజేపీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలోని గ్రామాలు, పల్లెలు, పట్టణాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ సారాధ్యంలోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే మన నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. అలాగే అలియాబాద్ లో బీఆర్ఎస్ మండల నాయకుడు తాళ్ళ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ వెంకట్ రెడ్డి, బాబు, భూమి రెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ, రవి, శేఖర్, అంజిరెడ్డి, మధు, ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ఇంటింటి ప్రచారం



శామీరేపేట, మేజర్ న్యూస్ (మే 07):
ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కేవలం మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ సునీతమహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి సుపరిచితురాలని, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయం ఎండ.. సాయంత్రం వాన

## ఒక్కసారిగా కురిసిన వాన ప్రజలకు ఆహా అనిపించింది



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 07) ఉదయం అంత ఎండగా ఉంటూ.. సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వానకు ప్రజలందరితో ఆహా అనిపించుకున్నట్టుంది. మంగళవారం ఉమ్మడి శామీర్‌పేట మండలంలో సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షానికి భూమి మొత్తం తడిసి చల్లటి వాతావరణాన్ని నెలకొల్పినందుకు ప్రజలకు ఒక్కసారి చినుకు జల్లు కొలిస్తే చల్లటి వాతావరణం నెలకొంది. ఒకసారిగా తేలిక పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురవడంతో వాతావరణం అంతా చల్లబడింది. ఆకాశంలో మబ్బులు కమ్మి వర్షం పడింది. శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలం, తుమ్ముకుంట మున్సిపాలిటీ పరిధిలో చల్లటి వాతావరణం నెలకొల్పింది. ప్రజలందరూ సాయంత్రం కురిసిన వర్షానికి ఆనంద వ్యక్తం చేశారు.

# బూత్ స్థాయి నాయకులు నిత్యం ప్రజలలో ఉంటూ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

- ఏఐసిసి పరిశీలకురాలు జ్యోతి మణి



**సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్య అతిథి జ్యోతి మణి.**

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( మే 07) : బూత్ స్థాయిలో ప్రతి నాయకుడు కార్యకర్తలు ప్రజలలో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పార్లమెంట్ ఎన్నికల మేనిఫేస్టోను వివరించాలని ఏఐసిసి వరిశీలకురాలు జ్యోతి మణి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ ఎస్బీఆర్ గార్డెన్లో టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలతో కలసి మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా మిగిలి ఉన్న వారం రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సూచించారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త నుశాంత్ గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండలాలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీలో 48 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 07):మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో 48 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహించనున్నారు. ఐఈఈఈ సిఐఎస్ కోడింగ్ క్లబ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ విభాగం సహకారంతో స్మార్ట్ హ్యాక్స్ 2%౨%24 బి బేటా ఎడిషన్ పేరుతో వచ్చేనెల జూన్ 20 నుండి 22 వరకు నిర్వహించే ఈ కార్యక్రమం పోస్టర్ ను ఏయూఎస్ఓఈ డీన్ డాక్టర్ వి. విజయ్ కుమార్, హెచ్ఓడి డాక్టర్ ఎ. మల్లికార్జున రెడ్డి, డీన్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు డాక్టర్ ఎం. తృప్తి, డాక్టర్ ప్రదీప్ కుమార్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు కార్తీక్ రావు, వేణుగోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తమ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి : కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 07): తమ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న మేకల దాస్ అతని కుమారుడు మేకల సాయిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు బాధితులు ఫిర్యాదు చేశారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని సర్వేనెంబర్ 489, 585,593.595, 596 &597లో గల 540 గజాల తమ స్థలంలో ఎలాంటి పత్రాలు లేకుండా అనుమతి పొందకుండా దౌర్జన్యంగా దాస్, సాయి దౌర్జన్యంగా ఇంటి నిర్మాణం చేపట్టారని వీరిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను
ప్లాట్ యజమానులు జె. హరికిషన్, సజ్జన్ కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల నుంచి

# బిజెపికి మంచి స్పందన

## బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సింగం విజయలక్ష్మి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 07) : పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి బిజెపికి మంచి స్పందన లభిస్తుందని బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సింగం విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మూడు చింతలపల్లి మూడు చింతలపల్లి మండల హెడ్ క్వార్టర్స్‌లో బిజెపి కార్యకర్తలు, నాయకులు ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మూడు చింతలపల్లి మండలాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేలా పనిచేయించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.